ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 20.08.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ అభివృద్ధికి సివిల్ సర్వీసులు ఎంతో కృషి చేశాయని, అట్టడుగు స్థాయిలో విధానాలను అమలు చేయడంలో అవి ఒక ముఖ్యమైన అనుసంధానకర్తగా పనిచేస్తాయని ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అన్నారు.

2. తమిళనాడు మహాబలిపురంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన జరిగిన 31వ దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశం ముగిసింది.

3. రేపు పూణేలో జరిగే 12వ బ్రిక్స్ కమ్యూనికేషన్స్ మంత్రుల సమావేశానికి భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది.

4. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ లో రేపు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

-----------------------------------

**UTTARAKHAND-IAS TRAINING**

దేశ అభివృద్ధికి సివిల్ సర్వీసులు ఎంతో కృషి చేశాయని, అట్టడుగు స్థాయిలో విధానాలను అమలు చేయడంలో అవి ఒక ముఖ్యమైన అనుసంధానకర్తగా పనిచేస్తాయని ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అన్నారు. ఉత్తరాఖండ్‌లోని ముస్సోరీలో 2024 బ్యాచ్ IAS ఆఫీసర్ ట్రైనీల ఫేజ్-II శిక్షణ ముగింపు వేడుకలను ఉద్దేశించి ఈరోజు ప్రసంగిస్తూ... నిజాయితీ, నైతికత అనేవి ప్రజా సేవకు పునాది అన్నారు. అధికారము - హోదా ద్వారా నిజమైన నాయకత్వాన్ని అంచనా వేయలేమని, కష్టమైన పరిస్థితులలో కూడా నైతికతతో ప్రవర్తించే సామర్థ్యమే

నిజమైన నాయకత్వాన్ని చాటుతుందని చెప్పారు. ప్రజా సేవకలో అంకితభావంతో ఉండాలని యువ అడ్మినిస్ట్రేటివ్ అధికారులను కోరారు. తమ పనిపై, తీసుకునే నిర్ణయాలపై పూర్తి ఏకాగ్రత ఉంచాలని సూచించారు. సమాజ సంక్షేమం కోసం పాటుపడాలని, సామాన్య ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని కోరారు. సున్నితత్వం, సమగ్రత, ధైర్యంతో ప్రజా ప్రయోజనాల కోసం పని చేయాలని, ప్రతి నిర్ణయంలోనూ "దేశమే ప్రథమం" అనే స్ఫూర్తిని కాపాడుకోవాలని అధికారులకు పిలుపునిచ్చారు.

**NSD**

**----------------------------**

**TN- AMIT SHAH**

చెన్నై సమీపంలోని మహాబలిపురంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన 31వ దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశం ముగిసింది. ఈ ప్రాంత పురోగతి, అభివృద్ధి, ప్రయోజనాలకు సంబంధించిన ఉమ్మడి ప్రాధాన్యతలు, అంశాలపై చర్చించడానికి ముఖ్యమంత్రులు, సీనియర్ అధికారులకు ఈ సమావేశం మంచి అవకాశాన్ని కల్పించింది. ఈ సమావేశానికి తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్, కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్, కేరళ ముఖ్యమంత్రి సతీశన్, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. అలాగే పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్, అండమాన్ నికోబార్ దీవుల లెఫ్టినెంట్ గవర్నర్, లక్షద్వీప్ అడ్మినిస్ట్రేటర్, వివిధ మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆరోగ్య సంరక్షణ నిధులు, మౌలిక సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ, ప్రాంతీయ భద్రత వంటి అంశాలలో సహకార సమాఖ్య విధానాన్ని పాటించాలని సమావేశంలో పాల్గొన్న వారు పునరుద్ఘాటించారు.

**NSD**

**----------------------------**

**JITENDRA - NAGALAND**

ప్రభుత్వ అభివృద్ధి ఆధారిత విధానం వల్ల గత పన్నెండు సంవత్సరాలలో ఈశాన్య భారతదేశం సాధించిన పరివర్తన - అత్యంత కీలకమైన ఫలితాలలో ఒకటి అని శాస్త్ర శాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. గత పన్నెండు సంవత్సరాలలో ఈ ప్రాంతంలో సాధించిన పురోగతి భౌగోళిక సవాళ్లను అధిగమించడానికి, భవిష్యత్ అభివృద్ధికి అడ్డంకి కాకుండా ఉండేలా చూసేందుకు నిరంతర విధానపరమైన దృష్టిని ప్రతిబింబిస్తుందని ఆయన తెలిపారు. రోడ్లు, రైల్వేల నుండి విమానాశ్రయాలు, జలమార్గాలు, డిజిటల్ కనెక్టివిటీ వరకు ఈ ప్రాంతంలో అభివృద్ధి వేగవంతమైందని, ఇది ప్రజలను దేశంలోని మిగతా ప్రాంతాలకు మరింత చేరువ చేసి, వృద్ధికి కొత్త మార్గాలను తెరిచిందని ఆయన చెప్పారు.

**NSD**

---------------------------

**SC-NEET PROTEST PANEL**

ఢిల్లీలో ఇటీవల విద్యార్థి నిరసనకారులపై పోలీసు చర్యలు, అలాగే పోలీసు సిబ్బందిపై జరిగిన దాడి అంశాలను పరిశీలించడానికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్. సుభాష్ రెడ్డి నేతృత్వంలో ఐదుగురు సభ్యులతో కూడిన హై-పవర్డ్ ఎంక్వైరీ కమిటీని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో పంజాబ్, హర్యానా హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ రవిశంకర్ ఝా, ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ షాలిందర్ కౌర్, మాజీ సీబీఐ డైరెక్టర్ రిషి కుమార్ శుక్లా, రిటైర్డ్ మేఘాలయ డీజీపీ ఎల్.ఆర్. బిష్ణోయ్ సభ్యులుగా ఉంటారని ధర్మాసనం పేర్కొంది.ఈ హై-పవర్డ్ ఎంక్వైరీ కమిటీ నిర్వహించే విచారణ కేవలం - ఒక్కసారి జరిగే ప్రక్రియగా ఉండకూడదని అత్యున్నత ధర్మాసనం స్పష్టం చేసింది.

**NSD**

---------------------------

**BRICS-COMM MINISTERS MEET**

భారత్ రేపు పూణేలో 12వ బ్రిక్స్ కమ్యూనికేషన్స్ మంత్రుల సమావేశానికి ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సమావేశానికి కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా అధ్యక్షత

వహిస్తారు. ఇది సమాచార, కమ్యూనికేషన్ టెక్నాలజీలు, డిజిటల్ పరివర్తన, ఆవిష్కరణ, దృఢమైన డిజిటల్ మౌలిక సదుపాయాలలో సహకారాన్ని బలోపేతం చేయడంపై చర్చించడానికి బ్రిక్స్ సభ్య దేశాల కమ్యూనికేషన్ల మంత్రులు, సీనియర్ ప్రతినిధులను ఒకచోటకు చేరుస్తుంది. ఈ సదస్సు అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలు, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, భవిష్యత్తు నెట్‌వర్క్ లు, సైబర్ సెక్యూరిటీ, కెపాసిటీ బిల్డింగ్, అందరినీ కలుపుకుపోయే డిజిటల్ కనెక్టివిటీపై తమ అభిప్రాయాలను పంచుకోవడానికి బ్రిక్స్ సభ్య దేశాలకు ఒక వేదికను అందిస్తుంది.

**NSD**

**----------------------------**

**CHOUHAN - BIHAR VISIT**

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు బీహార్ రాజధాని పాట్నాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా జ్ఞాన్ భవన్‌లో జరిగిన మఖానా మహోత్సవంలో పాల్గొని, మఖానా బోర్డు ఏర్పాటుతో పాటు ఆధునిక యంత్రాలు, విత్తనాలు, ఎగుమతుల ప్రోత్సాహానికి 475 కోట్ల ఆర్థిక సాయం ప్రకటించారు. అనంతరం బాపూ సభాగర్‌లో రబీ వర్క్ షాప్ నిర్వహించి రైతులతో, FPO సభ్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పంటల దిగుబడి పెంపు, KCC సదుపాయాలు, కందిపప్పుకు 100 శాతం కనీస మద్దతు ధర కల్పించడంపై చర్చించారు. అలాగే రైతులతో కలిసి మొక్కలు నాటారు. PMAY-G కింద రాష్ట్రానికి 11 లక్షలకు పైగా పక్కా ఇళ్లను మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు.

**S/B – SHIVRAJ SINGH CHOUHAN**

**NSD**

**----------------------------**

**SITHARAMAN - SINGAPORE PM MEETING**

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఈరోజు సింగపూర్ ప్రధానమంత్రి లారెన్స్ వాంగ్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేసంలో కేంద్ర మంత్రులు డాక్టర్ ఎస్. జైశంకర్, పీయూష్ గోయల్, జితిన్ ప్రసాదలు పాల్గొన్నారు. సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య కార్యాచరణ అమలు

పురోగతిని సమీక్షించారు. ఆర్థిక సహకారం, డిజిటలైజేషన్, కనెక్టివిటీ, నైపుణ్యాభివృద్ధి, సుస్థిరత వంటి రంగాలలో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై చర్చించారు. ఈరోజు జరిగే 4వ రౌండ్ భారత్-సింగపూర్ మంత్రివర్గ రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొనేందుకు మంత్రుల బృందం సింగపూర్ పర్యటనకు వెళ్లింది.

**NSD**

----------------------------

**IMD-WEATHER**

ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ లో రేపు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాబోయే రెండు రోజుల పాటు ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, బీహార్, హిమాచల్ ప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, సిక్కిం, మధ్యప్రదేశ్ ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ పేర్కొంది. జమ్మూ కాశ్మీర్, లద్దాఖ్, ఈశాన్య రాష్ట్రాలలో కూడా ఇటువంటి పరిస్థితులే ఉంటాయని తెలిపింది. అలాగే రాబోయే మూడు రోజులలో అండమాన్ నికోబార్ దీవులు, రాజస్థాన్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్‌లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండి పేర్కొంది.

**NSD**

----------------------------

**NEW BWF WC - DAY 4 RESULT**

న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న BWF బ్యాడ్మింటన్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో భారత్ కు చెందిన మహిళల డబుల్స్ జోడీ త్రిసా జాలీ - గాయత్రి గోపీచంద్ క్వార్టర్ ఫైనల్స్ లోకి ప్రవేశించారు. ఈ జోడీ జపాన్‌కు చెందిన జోడీని 21-16, 21-12 తేడాతో ఓడించింది. మిక్స్ డ్ డబుల్స్ జోడీ ధ్రువ్ కపిల - తనీషా క్రాస్టో - చైనాకు చెందిన గువో జిన్ వా - చెన్ ఫాంగ్ చేతిలో 16-21, 5-21 తేడాతో ఓడిపోయారు. ఈ సాయంత్రం జరగనున్న ప్రిక్వార్టర్ ఫైనల్స్ మహిళల సింగిల్స్ లో పి.వి. సింధు - చైనాకు

చెందిన వాంగ్ జి యితో తలపడుతుంది. పురుషుల డబుల్స్‌లో సాత్విక్‌సాయిరాజ్ - చిరాగ్ శెట్టి జోడీ రౌండ్ ఆఫ్ 16లో మలేషియాకు చెందిన జునైది ఆరిఫ్ - రాయ్ కింగ్ యాప్‌తో తలపడుతుంది.

**NSD**

---------------------------

**YUVA SANGAM - DATE EXTENSION**

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ యువ సంగమం ఏడవ విడత ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ గడువును ఈనెల 31వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రకటించింది. దేశవ్యాప్తంగా ఉన్న అర్హులైన యువత ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు పొడిగించిన సమయం మరో మంచి అవకాశాన్ని కల్పిస్తుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

---------------------------

**SANJIO** **EP-I**

**20.08.2026**

**SC-NEET PROTEST PANEL**

The Supreme Court has formed a five-member High-Powered Enquiry Committee headed by former top court judge Justice R Subhash Reddy to examine allegations of excessive use of force by police authorities and security personnel against student protesters in Delhi recently and violence against police personnel.

A bench of Chief Justice Surya Kant and Justices Joymalya Bagchi and V Mohana said, the committee would also comprise former Punjab and Haryana High Court Chief Justice Ravi Shankar Jha, former Delhi High Court Judge Justice Shalinder Kaur, former CBI Director Rishi Kumar Shukla and retired Meghalaya DGP L R Bishnoi. The top court clarified that as a matter of abundant caution, the enquiry undertaken by the High-Powered Enquiry Committee shall not be a one-time exercise. It asked the Committee to undertake a continuous and periodic assessment of the issues and shall submit its interim findings periodically. The Apex Court

recommended that the High-Powered Enquiry Committee should address certain issues on a priority basis, foremost amongst which is the matter relating to the alleged incidents of targeted violence, harassment and molestation of female protesters.

The Cockroach Janta Party (CJP)-led march to Parliament on 20th of July in Delhi over alleged examination paper leaks resulted in violent clashes, leaving several people injured among both protesters and security personnel as crowds breached barricades. <><><>

**SWATI/PTI/1727**

**SANJIO:MEENU** **EP-I**

**20.08.2026**

**TN- AMIT SHAH**

The 31st South Zone Council meeting concluded in Mahabalipuram near Chennai under the chairmanship of the Home Minister Amit Shah. The meeting gave an opportunity to the Chief Ministers and Senior Officials to engage among themselves to discuss shared priorities and issues concerning the progress, development and interests of the region.

Tamil Nadu Chief Minister Joseph Vijay, Karnataka Chief Minister D.K. Shivakumar, Kerala Chief Minister Satheesan, Telangana Deputy Chief Minister Mallu Bhatti Vikramarka and Andhra Pradesh Chief Minister Chandrababu Naidu attended the meeting. Lt.Governor of Puducherry, Lt. Governor of Andaman Nicobar Islands, Administrator of Lakshdweep and senior officials of various Ministries also attended the meeting.

Meanwhile, the participants during the meeting had stressed upon cooperative federalism across healthcare funding, infrastructure, environmental protection and regional security. While host of issues were discussed in the closed door meeting, the participants had expressed satisfaction over the outcome of the meeting in their social media platforms.

**R. Chidambaranathan**
**/Mahabalipuram/MAIL/1607**

**SANJIO::MEENU** **EP-I**

**20.08.2026**

**UTTARAKHAND-IAS TRAINING**

Vice-President C. P. Radhakrishnan today addressed the valedictory programme of Phase-II training of the 2024 batch of IAS officer trainees at the Lal Bahadur Shastri National Academy of Administration, LBSNAA, in Mussoorie, Uttarakhand.

On the occasion, the Vice-President said that the civil services have made significant contributions to the country's development and serve as an important link in implementing policies at the grassroots level. He said that character and integrity are the foundations of public service. Mr. Radhakrishnan stressed that true leadership is not measured by power or position, but by the ability to act ethically even in difficult situations.

The Vice-President called upon the young administrative officers to remain dedicated to public service. He urged them not to be distracted by criticism, but to remain focused on their work and decisions. He also called upon the officers to work for the welfare of society and provide better services to the common people.

Uttarakhand Governor Gurmit Singh also congratulated the 2024 batch officer trainees on completing their professional training and wished them a bright career dedicated to the service of the nation. He said that one chapter of their training had concluded, but the real journey of national service was now beginning. He called upon the officers to work in the public interest with sensitivity, integrity and courage, and to keep the spirit of "Nation First" in every decision.

**<<<>>> Sakshi Singh,**

**Dehradun,MAIL, 1549**

**SANJIO DP-I 20.08.2026**

**BRICS-COMM MINISTERS MEET**

India will host the 12$^{th}$ BRICS Communications Ministers Meeting in Pune tomorrow. The meeting will be chaired by Union Communications Minister Jyotiraditya Scindia. It will bring together Communications Ministers and senior representatives from BRICS member countries to deliberate on strengthening cooperation in Information and Communication Technologies (ICTs), digital transformation, innovation and resilient digital infrastructure. The theme of the meeting is Innovate, Cooperate and Transform (ICT) for a Resilient Future. The event will provide a platform for BRICS member countries to exchange views on emerging technologies,

digital public infrastructure, future networks, cybersecurity, capacity building and inclusive digital connectivity. The deliberations will also focus on advancing practical cooperation and sharing best practices to support digital transformation across BRICS countries and the wider Global South.

**<><>RISHU/PRIYA/1552**

**NEELAM DP-I 20.08.2026**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has issued orange colour warning for heavy to very heavy rainfall over Chhattisgarh and East Madhya Pradesh tomorrow. According to IMD, places over Uttar Pradesh, Uttarakhand, Bihar, Himachal Pradesh, Odisha, Sub Himalayan West Bengal, Sikkim, and West Madhya Pradesh will experience heavy rainfall for the next two days. Similar conditions are expected to prevail over Jammu and Kashmir, Ladakh and Northeastern states over the period. The Met Department has also forecast thunderstorms with lightning and gusty winds over Andaman and Nicobar Islands, East Rajasthan, Jharkhand, Chhattisgarh and Andhra Pradesh during the next three days.

Meanwhile, parts of Delhi-NCR witnessed rainfall in the morning. IMD has said that cloudy sky conditions will continue to prevail over Delhi with spells of light to very light rainfall for the next three days.

**<><>RISHU/SAKLEN/1329 HRS**

**SANJIO EP-I 20.08.2026**

**JITENDRA - NAGALAND**

Science and Technology Minister Dr. Jitendra Singh has said that the transformation of the North-East over the last twelve years has been one of the significant outcomes of the development-oriented approach of the Government under the leadership of Prime Minister Narendra Modi. The Minister said this when Deputy Chief Minister of Nagaland in-charge of Home and Border Affairs Yanthungo Patton, called on him along with public representatives from Wokha district to discuss a range of Central projects in the State.

On the occasion, Dr. Singh said that the development of the North-

East is no longer being viewed in isolation from the country's overall growth journey. He added that the progress achieved in the region over the last twelve years reflects a sustained policy focus on overcoming geographical challenges and ensuring that distance does not become a barrier to development. He also emphasized that from roads and railways to airports, waterways and digital connectivity, the region has seen a visible acceleration in development, bringing its people closer to the rest of the country and opening new avenues for growth.

**<><>SAMARTH/PRIYA/1600**

**SANJIO::HC 20.08.2026**

**NEW BWF WC - DAY 4 RESULT**

In badminton, the men's singles pre-quarter final battle between Indian prodigy Ayush Shetty and Indonesia's Alwi Farhan is currently underway on Court 1 at the Indira Gandhi Indoor Stadium in New Delhi. The Indian shuttler had lost the first game 19-21 and was trailing 6-12 in the second game when the updates last came in. Earlier, India's women's doubles duo of Treesa Jolly and Gayatri Gopichand stormed into the quarterfinals of the BWF World Championships in New Delhi. The Indian pair produced a commanding performance to defeat seventh seeds Rin Iwanaga and Kie Nakanishi of Japan in straight games, 21-16, 21-12.

The Indian mixed doubles pair of Dhruv Kapila and Tanisha Crasto lost to China's Guo Xin Wa and Chen Fang Hui 16-21, 5-21. Later in the evening, former world champion P V Sindhu, will be in action in the pre-quarterfinals later today. Ninth seeded Sindhu will take on third seed Wang Zhi Yi of China in the women's singles. In the men's doubles, fifth seeds Satwiksairaj Rankireddy and Chirag Shetty will face Junaidi Arif and Roy King Yap of Malaysia in the Round of 16.

**VISHNU/BHANU/1805**

**SITHARAMAN - SINGAPORE PM MEETING**

Union Finance Minister Nirmala Sitharaman today met Singapore Prime Minister Lawrence Wong in Singapore. External Affairs Minister Dr S Jaishankar, Union Commerce and Industry Minister Piyush Goyal and Minister of State for Electronics and Information Technology Jitin Prasada were also present during the meeting. In a social media post, the Finance Ministry said the leaders reviewed the progress in implementing the

Roadmap for the Comprehensive Strategic Partnership and discussed ways to further strengthen bilateral cooperation in areas including economic cooperation, digitalisation, connectivity, skills development and sustainability. The Ministers are on a visit to Singapore to participate in the 4th round of India-Singapore Ministerial Roundtable, which is going to be held today.

**CHOUHAN - BIHAR VISIT**

In Bihar, Union Minister Shivraj Singh Chouhan will facilitate the housewarming of beneficiaries of two lakh thirty-five thousand houses constructed during the current financial year under the Pradhan Mantri Awas Yojana-Gramin at Patna today. At a programme to be held at Bapu Sabhagar, the Union Minister will also distribute sanction letters among newly selected beneficiaries. Chief Minister Samrat Choudhary, Deputy Chief Ministers Vijay Kumar Choudhary and Bijendra Prasad Yadav, and Rural Development Minister Shravan Kumar will also attend the programme. In another programme, Mr Chouhan will participate in the 'Krishi Jan Kalyan Samvad' at BAMETI in Patna. State Agriculture Minister Vijay Kumar Sinha said the dialogue will focus on increasing farmers' income and prosperity, promoting women's entrepreneurship, employment and self-employment opportunities for youth, and the welfare of agricultural workers. Discussions will also be held on natural and sustainable farming using modern technology, agriculture-based entrepreneurship, food processing, value addition, and better integration of farmers with markets.